మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక

## మహిళల భద్రతకు శక్తి యాప్, వాట్సప్ సేవల పై అవగాహన



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 33 | గురువారం | 03 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

# హిమాచల్‌లో జల విలయం

**- హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు, వరదలు**

**- జూన్ 20 నుంచి ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయిన 51 మంది**



మన గళం డెస్క్ : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో అతలాకుతలమవుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వానలకు జనజీవనం స్తంభించిపోయింది. ప్రకృతి సృష్టిస్తున్న ఈ బీభత్సానికి ఇప్పటివరకు 51 మంది ప్రాణా లు కోల్పోగా, మరో 22 మంది గల్లంతయ్యారని అధికారులు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ఈ విపత్తుపై ఒక నివేదికను విడుదల చేసింది. జూన్ 20 నుంచి జూలై 2వ తేదీ వరకు జరిగిన నష్టాన్ని ఈ నివేదికలో పొందుపరిచింది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం

2లో..



### ఐదేళ్లలో మూడో అతిపెద్ద

# ఆర్థిక వ్యవస్థగా భారత్..!

మన గళం, న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను

2లో..

### ఆకస్మిక మరణాలకు కొవిడ్

# వ్యాక్సిన్లు కారణం కాదు





**- ఆందోళన కలిగిస్తున్న ఆకస్మిక మరణాలు**

**- ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు**

**- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: దేశంలో ఇటీవలే ఆకస్మిక మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి యుక్త వయసువారు, వృద్ధులు ఇలా వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. డ్యాన్స్ చేస్తూ, ఆటలు ఆడుతూ ఇలా అప్పటి వరకూ బాగానే ఉన్న వాళ్లు.. ఒక్కసారిగా కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు వదులుతున్నారు. ఎక్కువగా గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా కొవిడ్ అనంతరం ఈ మరణాలు

2లో..



# విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం పైపు నడిపిస్తున్నాం

**- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ**

**- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు**

**- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం**

**- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు**

మన గళం, అమరావతి : తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజ కవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే

2లో..

### తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్

# తీవ్ర ఆగ్రహం

**- పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తాం**



మన గళం, విజయవాడ: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని అన్నారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని తెలిపారు పీవీఎన్ మాధవ్. దుర్మార్గపు పాలన తమిళనాడులో ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(బుధవారం) విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ

2లో..



### జగన్.. చిల్లర రాజకీయాలు

# మానుకో

**- చిల్లర రాజకీయాలతో పాదయాత్ర చేస్తే జనం చెప్పులతో కొడతారన్న శబరి**

మన గళం, నంద్యాల : వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.. వైసీపీ విధానాలపై, జగన్‌పై వేర్వేరు కార్యక్రమాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ,

2లో..

### విద్యార్థిగా మారిన

# మంత్రి లోకేశ్



**- ఆ సింగిల్ టీచర్ కృషికి మంత్రి లోకేశ్ ఫిదా**

మన గళం, అమరావతి అది ఉండవల్లిలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నివాసం... కానీ, ఇవాళ ఒక తరగతి గదిలా మారిపోయింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఓ విద్యార్థిలా మారిపోగా... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రభుత్వ బడుల బలోపేతంపై పాఠాలు చెప్పారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావాలో వివరించారు. ఈ అరుదైన, స్ఫూర్తిదాయక

2లో..

### రాజీనామాపై

# వివరణ

**- మంచి ఆఫర్ రావడంతో ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ వివరణ**



మన గళం, అమరావతి తాను ఐపీఎస్ ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ బుధవారం అమరాతిలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను డీజీపీకి పంపినట్లు ఆయన తెలిపారు. తాను ఐఐఎం (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) విద్యార్థినని.. ఈ నేపథ్యంలో తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. తాను ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. అలా వస్తున్న వార్తలను ఈ

2లో..



### రైతులకు అండగా

# నిలుస్తాం

**- లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చాం**

**- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస**

2లో..

మన గళం, అమరావతి రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు

# హిమాచల్‌లో జల విలయం



వంటి వర్ష సంబంధిత ప్రమాదాల కారణంగా రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఈ మరణాలు సంభవించాయని తెలిపింది. ఈ ఘటనల్లో సుమారు 103 మంది గాయపడినట్లు నివేదిక వెల్లడించింది. అత్యధికంగా మండీ జిల్లాలో 10 మంది చనిపోయారని తెలిపింది. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా మండీ జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చండీగఢ్–మనాలీ జాతీయ రహదారిపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందుజాగ్రత్త చర్యగా మండీ, సిర్మౌర్ జిల్లాల్లో సుమారు 250కి పైగా రహదారులను అధికారులు మూసివేశారు. పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వరదల కారణంగా 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 మంచినీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయని, దీంతో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి.

## ఐదేళ్లలో మూడో అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా భారత్..!

అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్‌లు 2013–14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024–25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు.

# ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లు కారణం కాదు

అధికమయ్యాయి. దీంతో కొవిడ్ వ్యాక్సిన్ల వల్లే ఈ మరణాలు సంభవిస్తున్నాయంటూ అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలపై కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి. ఈ పరిశోధనలో భాగంగా కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత మరణించిన పలు కేసులను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా విశ్లేషించారు. వారి ఆరోగ్య నేపథ్యం, వ్యాక్సినేషన్ వివరాలు, ఇతర వైద్య సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ అధ్యయనంలో ఆకస్మిక మరణాలకు ప్రధాన కారణం బాధితులకు ముందు నుంచే ఉన్న అనారోగ్య సమస్యలే అని తేలింది. దాదాపు నెలరోజులపాటూ జరిపిన ఈ అధ్యయనంలో జన్యుపరమైన లోపాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలే కారణమని నిర్ధరణ అయ్యింది. వ్యాక్సిన్ల వల్ల కలిగే దుష్ప్రభావాల కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయనడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లభించలేదని నివేదిక పేర్కొంది.

## తమిళనాడు ప్రభుత్వంపై
# మాధవ్ తీవ్ర ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి



సదస్సులో పలువురు మఠాధిప తులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు.

# జగన్.. చిల్లర రాజకీయాలు మానుకో

వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. "గడిచిన ఐదేళ్లలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. అది చేయకుండా చిల్లర రాజకీయాలతో పాదయాత్ర అంటూ వస్తే ప్రజలే చెప్పులతో కొడతారు" అని జగన్‌ను ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని, తమ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసి చూపించిందని శబరి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కూడా పాల్గొన్నారు. మరోవైపు, శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూడా వైసీపీపై విమర్శలు చేశారు. స్థానికంగా జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కదిరిలో వైసీపీ నేతలపై జరుగుతున్న సీబీఐ దాడుల గురించి ప్రస్తావించారు. "దేశవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు చేస్తుంటే, అందులో కదిరి వైసీపీ నేతలు ఉండటం సిగ్గుచేటు" అని ఆయన ఎద్దేవా చేశారు.

# విద్యార్థిగా మారిన మంత్రి నారా లోకేశ్

సన్నివేశం మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఆవిష్కృతమైంది. మూసివేత దశలో ఉన్న పాఠశాల రూపురేఖలు మార్చి, తన అంకితభావంతో ఆదర్శంగా నిలిపిన కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు ఎం. కల్యాణి కుమారిని మంత్రి లోకేశ్ అసాధారణ రీతిలో గౌరవించారు. ఆమెకు 'షైనింగ్ టీచర్' పురస్కారం అందజేశారు. కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, జేఎం తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. 2017లో కల్యాణి కుమారి అక్కడికి బదిలీపై వెళ్లేనాటికి, 14 మంది విద్యార్థుల నమోదు ఉంటే, బడికి వచ్చేది కేవలం ఇద్దరే. ఏ క్షణంలోనైనా మూతపడే ప్రమాదంలో ఉన్న ఆ బడిని ఆమె సవాలుగా స్వీకరించారు. సొంత ఖర్చులతో పాఠశాలకు రంగులు వేయించి, అదనపు స్టడీ మెటీరియల్ అందించి, ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిపై నమ్మకం కలిగించారు. ఆమె నిరంతర కృషితో విద్యార్థుల సంఖ్య 53కి చేరింది. కేవలం సంఖ్య పెంచడమే కాదు, నాణ్యమైన విద్యను అందించి 23 మంది విద్యార్థులను గురుకుల పాఠశాలల్లో, ఒక విద్యార్థిని ప్రతిష్ఠాత్మక నవోదయ విద్యాలయంలో చేర్పించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

**– టీచర్‌కు విద్యార్థిగా మారిన లోకేశ్**

కల్యాణి కుమారి కృషి గురించి తెలుసుకున్న మంత్రి లోకేశ్, ఆమెను కుటుంబంతో సహా ఉండవల్లిలోని తన నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. 'షైనింగ్ టీచర్' పురస్కారంతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ ఒక విద్యార్థిలా మారి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కల్యాణి కుమారి నుంచి ఎంతో ఓపికగా సలహాలు విన్నారు. ఆమె సూచనలను తప్పక అమలు చేస్తామని హామీ ఇచ్చారు. "ఒక సింగిల్ టీచర్‌గా ఉండి, పాఠశాల రూపురేఖలు మార్చి, పెద్ద సంఖ్యలో అడ్మిషన్లు



తీసుకురావడం ఒక చరిత్ర. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చు" అంటూ ఆమెను ప్రశంసించారు.

# రైతులకు అండగా నిలుస్తాం

అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.

రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజీనామాపై వివరణ

సందర్భంగా ఆయన ఖండించారు. కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాత ఈ ఉద్యోగానికి రాజీనామా చేయాలని తాను నిర్ణయానికి వచ్చానని కౌశల్ వెల్లడించారు. ఇక ఆంధ్రప్రదేశ్.. తనకు సొంత రాష్ట్రంగా పరిగణిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. తనకు సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు ఈ సందర్భంగా సిద్ధార్థ్ కౌశల్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సైతం సమాజానికి సేవ చేసేందుకు కృషి చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం సిద్ధార్థ్ కౌశల్.. ఏపీ డీజీపీ కార్యాలయంలో ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులోభాగంగా గత కొద్ది రోజులుగా ఆయన విధులకు సైతం హాజరుకావడం లేదని తెలుస్తోంది. గతంలో ఆయన కృష్ణా, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీగా పని చేశారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వల్లే సిద్ధార్థ్ కౌశర్ రాజీనామా చేస్తున్నారంటూ వైసీపీ ఒక విధమైన ప్రచారానికి తెర తీసింది. అలాంటి వేళ.. సిద్ధార్థ్ కౌశల్.. ఐపీఎస్ ఉద్యోగానికి తాను ఎందుకు రాజీనామా చేస్తుందనే అంశంపై క్లారిటీ ఇచ్చారు.

# విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు.దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే



ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గం

మన గళం, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సీనియర్ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గమని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలకు ఏమైందో తెలియడం లేదన్నారు. జగన్ పరామర్శల పేరుతో ప్రాణాలు తీస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడేమో భద్రత లేదన్నారు... ఇప్పుడు పోలీసులు అనుమతిచ్చినా కోర్టుకెళ్లారు. పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలు తీస్తారు. దానికి పోలీసుల వైఫల్యమని నెపం పెడతారు. జాగ్రత్తలు తీసుకుంటుంటే రాజకీయం చేస్తారు. వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గం. అసలు ఈ రప్పా రప్పా పార్టీ నాయకులకు ఏమైందో అర్థం కావడం లేదు. ఏదో కన్ఫ్యూజన్‌లో ఉన్నట్టు అనిపిస్తోంది. నెల్లూరులో జగన్ దిగడానికి హెలిప్యాడ్‌కు ముందుగానే అనుమతులు ఇచ్చినా హైకోర్టును ఆశ్రయించడం విచిత్రంగా ఉంది. రెంటపాళ్ల పర్యటనలో చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో వైసీపీ నేతలు ఎంపిక చేసిన ప్రదేశాలకు ప్రత్యామ్నాయంగా జైలుకు దగ్గరలో అనుమతి ఇచ్చారు. ఏదో ఒక ఇష్యూ క్రియేట్ చేసి సానుభూతి పొందడానికే హైకోర్టుకు వెళ్లినట్టుగా ఉంది.

# మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై అవగాహన

**- మహిళల భద్రత కోసం ... శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111**

**- అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్.**

మన గళం,కర్నూలు క్రైం : మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్ధినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు బుధవారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు %ూూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. "శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111 : మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు



వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

# గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది

**- జగన్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారు**

**- కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సపరిపాలన సాగిస్తుంది**

**- ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేసాం**

**- ఎంపీ బస్తిపాటి నాగరాజు**



మన గళం,కర్నూలు పాతబస్తీ : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సపరిపాలన అందిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో నిర్వహించిన సపరిపాలనలో తొలి అడుగు కార్యాక్రమంలో రాష్ట్ర మంత్రి టీజి భరత్ తో కలిసి అయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి, ఎంపీ తెలియజేసారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు...జగన్ అరాచక పాలనతో విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం ఇచ్చారన్నారు..ఏడాది పాలనలోనే రెట్టింపు సంక్షేమం, పథకాలతో పాలన సాగిస్తుందన్నారు.. ఇక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90శాతం నేరవేర్చమన్న ఆయన.. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు..ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కార్పొరేటర్ శివమ్మ, వార్డు ఇంచార్జి పాపన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




మన గళం,కర్నూలు సిటి : జూలై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కోరారు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ దేశవ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల సెక్యూరిటీ గార్డ్స్ మరింత ప్రమాదంలో పడబోతున్నారని అన్నారు సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు పనీ గంటల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం సవరించడం వల్ల సెక్యూరిటీ గార్డ్స్ కి మరింత ప్రమాదం ఏర్పడిందని అన్నారు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు నగర నాయకులు బి రాధాకృష్ణ మాట్లాడుతూ జూలై 9వ తేదీన జరుగు దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయడం ద్వారా నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన సెక్యూరిటీ గార్డ్స్ కన్వీనియన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు కన్వీనర్ గా కృష్ణ కో కన్వీనర్ మద్దిలేటిని తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. రాబోవు కాలంలో సెక్యూరిటీ గార్డ్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలియజేశారు ఈ సమావేశంలో ఈ. రఘురాంశెట్టి,సి మనోహర్, గౌడు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పాత లేబర్ కోడ్ లను పునరుద్ధరించాలి

**- కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**

**- జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి**

**- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.రాధాకృష్ణ**




మన గళం,కర్నూలు సిటి : కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు గా విభజించి కార్మిక చట్టాల గురించి మాట్లాడడానికి వీలులేని విధంగా చట్టాలను సవరించిన నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి ఎస్ రాధాకృష్ణ ఎండి అంజిబాబులు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం కార్మిక కర్షక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అన్ని యూనియన్ల ఆఫీస్ బేరాల సమావేశం జరిగింది. సమావేశానికిసిఐటియు నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వచ్చిన సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబులు సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా గారులుహాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మే డేకు ముందు దేశంలో ఎనిమిది గంటల పని విధానం కాకుండా యాజమాన్యం కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుని కనీస వేతనం కూడా అమలు చేయకుండా బ్రిటిష్ ప్రభుత్వం కార్మికులను ఇబ్బంది పాలు చేసిందని దీనికి వ్యతిరేకంగా లక్షలాది కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించి పోరాడి పోరాటాల ద్వారా కార్మిక చట్టాలను సాధించుకుని ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నారని సంఘాల నిర్మించుకునే హక్కు, కార్మిక హక్కులను అడిగే హక్కు బ్రిటిష్ ప్రభుత్వం అమలు చేసిందని పాత చట్టాలను సవరిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులను తీసుకొస్తూ 44 లేబర్ కోడ్లను రద్దుచేసి ప్రమాదకర నాలుగు కోడ్లు గా విభజించడం ప్రభుత్వానికి తగదని కొత్తగా తెచ్చిన చట్టాల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోతాడని వంద మంది ఉంటే తప్ప సంఘం నిర్మించుకోవడానికి అవకాశం లేదని యాజమాన్యం ఎప్పుడైనా కార్మికునితీసుకోవచ్చు తొలగించవచ్చని అడిగే హక్కు కార్మికులకు లేదని బయట వ్యక్తులు సంఘంలో ఉండరాదని కార్మికులకు కనీస వేతన అమలు చేయకపోయినా ప్రమాదాలు జరిగిన యాజమాన్యం ఎలాంటి బాధ్యతలు తీసుకోదని లేబర్ ఆఫీసర్లు ఫ్యాక్టరీలను తనిఖీ చేయడం యాజమాన్యాన్ని ప్రశ్నించడం లాంటి చేయకూడదని ఈ చట్టం చెబుతుందని ఇలాంటి చట్టాల వల్ల కార్మికులకు నష్టదాయకం తప్ప ఎలాంటి లాభం లేదని వారు అన్నారు తీసుకొచ్చిన చట్టాలను చాలా రాష్ట్రాలు వ్యతిరేకించాయని అయితే కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు వత్తే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం తక్షణమే క్యాబినెట్ సమావేశపరిచి ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు అలాగే రాత్రివేళలో మహిళలు డ్యూటీలు చేయాలని ఆమోదించడం చాలా దుర్మార్గం అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తక్షణ ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మె జయప్రదానికి కార్మికులందరూ విజయవంతం చేసి కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యూ సిటీ సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు కే సుధాకరప్ప ,కె.ప్రభాకర్ బి. రాధాకృష్ణఏసు, రామకృష్ణ, హుస్సేన్ వలి, ఈ కార్యక్రమం లో ఆటో హమాలి, విద్యుత్తు హమాలీ కార్మికులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**- నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలి.**

మన గళం,కర్నూలు క్రైం : సైబర్ నేర గాళ్ళచేతిలో మోసపోకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమం ను కొనసాగిస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు బుధవారం తెలిపారు. పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలలో, రద్దీ ప్రాంతాలలో ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ %ఓఎవతీఛతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. 38 పోలీసు స్టేషన్ పరిధులలో ఇప్పటివరకు 2,460 " నేను సైబర్ స్మార్ట్ " అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 1,74, 758 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు. ఉద్యోగాల పేరుతో వర్క్ ఫ్రం హోం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నా రని, యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయరాదన్నారు. గుర్తు తెలియని వారికి వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దన్నారు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి సైబర్ నేరగాళ్ళు మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

**- బుధవారపేట పార్కు ప్రారంభోత్సవంలో టీజీ భరత్**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టికి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని శ్రీ దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ మంత్రి మాట్లాడుతూ.. బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివృద్ధి కృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు -ప్రతి ఇంటింటికి సుపరిపాలన అందిస్తాం ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ పట్టణంలోని ఇందిరానగర్ ప్రాంతంలో ఈరోజు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచారంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా, ప్రజలతో మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ౧ ఇప్పటివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సాధించిన విజయాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే ప్రణాళికల గురించి సంక్షేమ పథకాల గురించిప్రతిఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలం న్యూస్

## సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (01.07.2025) శ్రీ పవన్ కుమార్ మరియు వారి బృందం, కడప వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ గాత్రకచ్చేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గం గం గణపతి వదనం, శివపద భజనా, సర్వమంగళాధవ శివ, అంబా శాంభవి అఖిలాండేశ్వరి, కైలాసగిరిలో ప్రమథగణములతో, శంభో.. శివశంభో, హరహర శంకరా జయ జయ శంకరా తదితర గీతాలను శ్రీ పవన్ కుమార్ తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని ఎం. పవన్ కుమార్, కీబోర్డు సహకారాన్ని వై. శ్రీనివాసరాజు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (02.07.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (02.07.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం నిర్వహించబడుతున్నాయి. మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ముఖ్యమంత్రి డప్పు కొడితే మా కడుపు నిండదు

- డప్పు పెన్షన్ రూ.7 వేలకు పెంచి, గౌరవించండి
- ఏపీడీకేయస్ రాష్ట్ర అధ్యక్షుడు యం డి ఆనంద్ బాబు




మన గళం,కర్నూలు సిటి : జూలై 1న పెన్షన్లు పంచే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డప్పు కొట్టి అలరించినట్లుగా పేపర్లలో చూశామని, ముఖ్యమంత్రి డప్పు కొడితే మా కడుపు నిండదుగాని, డప్పు పెన్షన్ ను 7 వేలకు పెంచి డప్పు కళాకారులను గౌరవించమని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు కోరారు. బుధవారం కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవనంలో ఏపీ డీకేఎస్ జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జే మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి బి కరుణాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులంతా ఆశతో ఆన్లైన్ ఎప్పుడు విడుదలవుతుందా అని పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయడంతో పాటు, డప్పు కళాకారుల పెన్షన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. కథాకళి భరతనాట్యం కూచిపూడి కళాకారుల లాగా సామాజిక వృత్తి కళాకారులైన డప్పు కళాకారులకు 7000 పెన్షన్ పెంచాలన్నారు. మీరు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదని ఇప్పటికైనా డప్పు కళాకారులు అందరికీ డప్పు గజ్జలు డ్రెస్సు ఇచ్చి డప్పు పండగ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో డప్పు కళాకారులకు ప్రధానమైన అవకాశాన్ని కల్పించాలని, కర్నూలు జిల్లా లాంటి ప్రాంతంలో కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు డప్పు కళాకారుల ద్వారా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసమై జూలై 3 నుండి 9 దాకా సచివాలయాల ముందు ఆందోళన నిర్వహించి, 9 నుండి 20 దాకా మండల కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించాలన్నారు. అప్పటికి ప్రభుత్వ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున డప్పే ఆయుధంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఏపీ డీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గర్జి అంజి, బైరాపురం కృష్ణ, ముక్కురన్న, జిల్లా సహాయ కార్యదర్శులు నాగరాజు, దస్తగిరి, జయరాజు, సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు చిన్నరాజు, ఎం దస్తగిరి, రామకృష్ణ, ప్రకాశం, హనుమంతు, నరసన్న, భగవంతు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

- ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 80% హామీలను నేరవెర్చాం - మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



మన గళం,నంద్యాల టౌన్ : సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్య,ఐటీ మంత్రి నారా లోకేష్ ల ఆదేశాల మేరకు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఈరోజు నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్ గార్లు సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు . ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు . తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పిహెచ్సిల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు . రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు . ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు . ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , అజ్మీర్ , స్వామి నాయక్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి , నాగార్జున , తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు , నాగరత్నమ్మ , విజయ గౌరీ , భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, కృష్ణవేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు.-

## కోడుమూరు నందు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో బుధవారం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కోడుమూరు పట్టణంలో నిర్వహించారు. కర్నూలు కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు, సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇంటి ఇంటికి తిరుగుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలన అనుభవం యువ నాయకులు నారా లోకేష్ కృషితో అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ నాయుడు మాట్లాడుతూ సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేయబోతున్న మంచిని వివరించారు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాల లో టిడిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లొతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నాయుడు ఎల్లప్ప నాయుడు గోరంట్ల సర్పంచ్ బాలకృష్ణ రామకృష్ణారెడ్డి, గోపాల్ నాయుడు, బ్రిటిష్ రాముడు బలరాము స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి పిలుపునిచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి రామచంద్రయ్య




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ నాయకుల సమావేశం జరిగింది సిపిఐ మహాసభలు ఈ నెల 28,29,30వ తేదీలలో జరిగే కర్నూలు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ 24 మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి రామచంద్రయ్య ఆ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన జిల్లా కార్యదర్శి గిడ్డయ్యతో కలిసి కోడుమూరు చేరుకొని పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ,ఏఐటియుసి, ఆటో వర్కర్స్ యూనియన్,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోడుమూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బి రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా సీపీఐ మహాసభల్లో రాష్ట్ర,జిల్లా స్థాయిలోని రాజకీయ,ఆర్థిక,సామాజిక అంశాలపై విస్తృతంగా చర్చలు జరుగుతాయన్నారు. ఆయా అంశాలపై భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకునేందుకు కర్నూలు మహాసభలు వేదిక కానున్నాయని వారు పేర్కొన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో అశేషమైన, అద్వితీయమైన పాత్రను పోషించిన భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది డిసెంబర్ 26నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. స్వాతంత్రం అనంతరం దేశ పునర్నిర్మాణంలోనూ అలాగే రాజకీయ,ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక రంగాలలో విప్లవత్మకమైన మార్పులు తీసుకొచ్చి,భారతదేశ పురోగమనానికి విశేషమైన కృషి చేసిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే విద్యార్థి యువజన,రైతు,శ్రామిక, మహిళలు,మైనార్టీల హక్కుల పరిరక్షణకు ప్రజా సంఘాల నిర్మాణానికి కృషిచేసి,దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయలేని పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీ సొంతం చేసుకుంది అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈనెల 28నుంచి మూడు రోజులపాటు కర్నూలు నగరంలో నిర్వహించే సిపిఐ మహాసభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున పాల్గొని,కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బజారి, తదితరులు పాల్గొన్నారు.


మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వారం లో 3 రోజుల పాటు విమాన సర్వీస్ లు

**- కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలి**

**- కర్నూలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటాం**

**- కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



మనగళం, కర్నూలు : ఏ రాష్ట్రంలో అభివృద్ధి చెందని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. బుధవారం కర్నూలు ఎయిర్పోర్ట్ లో కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీస్ లను కేంద్ర విమానయాన శాఖ మంత్రి ఢిల్లీ నుండి కింజరాపు రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ప్రారంభించారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుండి రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కర్నూలుకి సంబంధించి విజయవాడ కి కనెక్టివిటీ ఇవ్వడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. విజయవాడ - కర్నూలు ఫ్లైట్ ఎప్పుడు వేస్తారని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న అందరు ప్రజాప్రతినిధులు అడుగుతూనే ఉన్నారన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలకు, అనంతపురం జిల్లాకు ఈ కనెక్టివిటీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు కొత్త ఎయిర్పోర్ట్ లను అభివృద్ధి చేయడం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు. ఏ రాష్ట్రంలో ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి చెందని విధంగా అభివృద్ధి చేయాలని, ఒక లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ని తయారు చేయాలని, సీఎం ఎంతో పట్టుదలతో ఉన్నారన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఇప్పుడు కర్నూలు, అలాగే కడపలో ప్రతి ఒక్క ఎయిర్పోర్ట్లో గతంలో కంటే ఈ సంవత్సరం కాలంలో అదనంగా ఫ్లైట్ సర్వీస్ లు స్టార్ట్ చేసి సుమారు 15% ఎడిషనల్ కెపాసిటీని మన రాష్ట్రం నుండి పెంచామన్నారు.. అదే విధంగా సివిల్ ఏవియేషన్ లో భోగాపురం, నెల్లూరు, అనంతపూర్, కుప్పం ఇలా రకరకాల ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్ట్ లు స్టార్ట్ చేయడానికి చంద్రబాబునాయుడు గారి ఆదేశాలతో ముందుకు నడిపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్ట్ ను డెవలప్ చేయాలని సీఎం గారు కూడా ఎప్పటికప్పుడు మాకు సలహాలు ఇవ్వడం జరుగుతోందన్నారు..ప్రస్తుతం ఈ సర్వీస్ 3 రోజులు నడిచేలా ప్రారంభించామని, అతి త్వరలో 7 రోజులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి అదనపు కనెక్టివిటీ లు ఇచ్చేందుకు కూడా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ శరవేగంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. కర్నూలు నుండి అనంతపురం వరకు 5 ముఖ్యమైన ఇండస్ట్రియల్ రంగాలఅభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఓర్వకల్లు నోడ్ లో డ్రోన్ హబ్ ను తయారు చేయాలని, ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, డిఫెన్స్ తదితర ఇండస్ట్రియల్ సెక్టార్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కర్నూలు ప్రాంతం అభివృద్ధి చెందడంలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కీలక పాత్ర పోసిస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాగే కర్నూలు ఎయిర్పోర్ట్లో నైట్ ల్యాండింగ్ చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకొని 100% ఆక్యుపెన్సీ ఉండే విధంగా సహకరించాలని, ఎయిర్ పోర్ట్ సేవలను ప్రోత్సహించాలని కేంద్రమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు - విజయవాడ ఫ్లైట్ ను ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. తాను కట్టించిన ఎయిర్పోర్ట్ లో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఇంకా పలు ప్రాంతాలలకు ఫ్లైట్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని, వాటిని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. అదేవిధంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్ గా మారుతున్నందున రాబోయే కాలంలో ఇది చాలా అవసరమని తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు - విజయవాడ ఫ్లైట్ సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ సర్వీసులను ప్రారంభించడం పట్ల అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలు సంతోషపడుతున్నారని తెలిపారు.. అదే విధంగా కర్నూలు ఎయిర్పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషిచేయాలని మంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇదే రోజు ఓర్వకల్లు విమానాశ్రయం నుండి విజయవాడకు కొత్త విమాన సర్వీసు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక సంవత్సరం లోనే ఇది సాధించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే మరింత అభివృద్ధితో ఈ విమానాశ్రయం రూపు రేఖలు మార్చాలని, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కూడా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రి ని కోరారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కర్నూలు నుండి విజయవాడ కు విమాన సర్వీసులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎయిర్పోర్ట్ మరింత అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని, నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్పోర్ట్ గా పేరును అధికారికంగా ప్రకటించేలా ఎంపీ కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలు విజయవాడ విమాన సర్వీసులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి కృషి వల్లే ఈ ప్రాంతము ఇండస్ట్రియల్ హబ్ గా రూపొందిందన్నారు. ముందుగా కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, కర్నూలు విజయవాడ ఇండిగో విమాన సర్వీస్ లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భీమప్ప పూజారి అనే ప్యాసింజర్ కి మొదటి బోర్డింగ్ టికెట్ ను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, జేసీ అందచేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, ఇండిగో కంపెనీ రీజినల్ హెడ్ ఆఫ్ సెక్యూరిటీ జిబు జాన్, అసిస్టెంట్ మేనేజర్, కౌశల్, రీజినల్ మేనేజర్, ప్రశాంత్ , రీజినల్ మేనేజర్ సేఫ్టీ జాక్సన్ జార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.




# నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుంది

**- జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారాలతో సమర్ధవంతంగా నేరాలను కట్టడి చేయగలిగాము**

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

మనగళం, నంద్యాల :నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు.02-07-2025 న నంద్యాల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం సమావేశ హాలు నందు జిల్లా ఎస్పీ హాఫ్ ఇయర్లీ కి సంబందించిన నేర నివేదిక సమావేశాన్ని నిర్వహించారు. 2024, 2025 వ సంవత్సరాలలో జరిగిన నేరాలను ఒకదానితో ఒకటి పోల్చి, గతంతో పోలిస్తే ప్రస్తుతం కేసుల దర్యాప్తులో, నేర నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి పురోగతి సాధించాము అనే వాటిని అంకెలు, శాతాలతో సహా వివరించారు.

2024 సంవత్సరంలో 21 హత్య నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 11 హత్యలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 48% హత్య నేరాలు తగ్గాయి.

2024 సంవత్సరంలో 06 నేరాలు జరిగినవి 2025 సంవత్సరంలో 03 నేరాలు మాత్రమే జరిగాయి. దీనిని బట్టి చుస్తే 50% హత్య నేరాలు తగ్గాయన్నారు.

2024 సంవత్సరంలో 13 కిడ్నాప్ లు జరిగితే 2025 సంవత్సరంలో 06 కిడ్నాప్ లు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 24% కిడ్నాప్ లు తగ్గాయి.

2024 సంవత్సరంలో 23 అత్యాచార ఘటనలు చోటుచేసుకొనగా 2025 సంవత్సరంలో 14 అత్యాచార ఘటనలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 39% అత్యాచార ఘటనలు తగ్గాయి.

2024 సంవత్సరంలో 40 తీవ్ర ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 27 తీవ్ర ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 33 % నేరాలు తగ్గాయన్నారు.

2024 సంవత్సరంలో 385 సాధారణ ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 319 సాధారణ ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 17 % నేరాలు తగ్గాయి.

డబ్బు కోసం హత్య చేసి కేసులు, దోపిడీ, బందిపోటు నేరాలు, రాత్రి సమయంలో జరిగిన దంగతనాలు పగలు సమయంలో జరిగిన దొంగతనాలు, సాధారణ దశగతనాల విషయంలో 2024 సంవత్సరంలో 179 నేరాలు జరిగితే 2025వ సంవత్సరంలో 154 నేరాలు జరిగాయి. పోలీస్ అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, రాత్రి, పగలు సమర్థవంతంగా గస్తీలు నిర్వహించడం వలన 14% నేరాలు తగ్గాయన్నారు.

దొంగతనాలకి సంబందించిన కేసులలో 2024 వ సంవత్సరంలో 179 కేసులు నమోదు అవ్వగా వాటిలో 89 కేసులను చేదించడం జరిగింది.2025 వ సంవత్సరంలో154 కేసులు నమోదు అవ్వగ వాటిలో 96 కేసులను ఛేదించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే 12% దొంగతనం కేసులు చేదన పెరిగింది అంతే కాకుండా చోరి పొత్తు రికవర్ కూడా 62% పెరిగింది. దీనికి ప్రధాన కారణం సర్కిల్ ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రైమ్ పార్టీలు సమర్థవంతంగా విధులు నిర్వహించడమేనన్నారు.

2024 సంవత్సరంలో 282 నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 243 నేరాలు జరిగాయి. క్షేత్ర స్థాయిలో తీసుకున్న అనేక ముందస్తు చర్యల వలన 14 % నేరాలు తగ్గాయన్నారు. 2024 సంవత్సరంలో 31 నేరాలు జరిగితే 2025 వ సంవత్సరంలో 28 నేరాలు జరిగాయి.

మహిళ పోలీసులతో పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం వలన పోక్సో కేసులు 09 % తగ్గాయన్నారు. 2024 సంవత్సరంలో మొత్తం 17 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 58 మందిని అరెస్ట్ చేసి 42.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 06 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. అయితే నిఘా వ్యవస్థను మరింత ప్రతిష్ట పరిచిన జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదంమోపి విస్తృత తనిఖీలు నిర్వహించడంతో 2025 వ సంవత్సరంలో మొత్తం 09 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 20 మంది నిందితులను అరెస్ట్ చేసి 15 కేజీల గంజాయిని, 03 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ గారు నిత్యం రోడ్డు ప్రమాదాల గురించి సమీక్షిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో విధులు నిర్వహిస్తూ వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పిస్తూ, ఒకసారి రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ప్రదేశంలో మరోసారి అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వాహన వేగాలను నియంత్రించడానికి రేడియం స్టిక్కర్ అతికించిన బారికేడ్స్ లను ఏర్పాటు చెయ్యడం, సిగ్నల్స్ బోర్డ్ లను ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు వేయించడం వంటి అనేక రకాలైన ముందస్తు చర్యలు తీసుకొవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత చర్యలు తీసుకుంటామన్నారు. 2024 సంవత్సరంలో 1414 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో 4330 కేసులు నమోదు చేసినారు.206% ఎక్కువగా కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో 3696 కేసులను రాజీ మార్గం ద్వారా పోలీసు అదికారులు ఇరువైపుల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించామన్నారు. మహిళల భద్రత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ వినియోగం, డౌన్లోడ్ లో నంద్యాల జిల్లా 2025 లో ఇప్పటివరకు 36,557 యాప్ లను అనేక స్పెషల్ డ్రైవ్ ల ద్వారా పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసుల సహకారంతో ప్రజల సెల్ ఫోన్ లలో నిక్షిప్తం చెయ్యడం జరిగింది. అంతేకాక స్కూల్,కాలేజీ ,పబ్లిక్ ప్రదేశాలలో 1076 అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2025 సంవత్సరంలో 10 కేసులలో 1,79,78,774/- రూపాయలు సైబర్ నేరగాళ్ళు ప్రజల సొమ్మును దోచుకోవడం జరిగింది.ఇందులో 07 కేసులలో 35,37,788/- రూపాయల ప్రజల సొమ్మును ఫ్రీజ్ చెయ్యడం జరిగింది.02 కేసులలో 15,15,300/- రూపాయలను ప్రజల ఖాతాలోకి జమ చెయ్యడం జరిగిందన్నారు. 2025 సంవత్సరంలో పోలీసు ప్రజా సమస్యల పరిస్కార వేదికకు ప్రజలనుండి 1887 ఫిర్యాదులు రాగా వాటిలో 1686 ఫిర్యాదులను పరిస్కరించడం జరిగిందన్నారు. 2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కేమరాలను ఉపయోగించి భహిరంగంగా మద్యం సేవించుచున్న వారిని కనిపెట్టి వారిపై 409 కేసులలో 420 మందిని అరెస్ట్ చేసి కోర్టునందు హాజరుపరచడం జరిగింది.అంతేకాక గ్రామ /పట్టణ శివారుప్రాంతాలలో పేకాట స్థావరాలను కనుగొని జూదం అడుచున్న వారిపై 04 కేసులు నమోదు చెయ్యడంతో పాటు 35 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 94,990/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు సిబ్బంది సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు గురించి మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలున్నప్పటికీ ఒకవైపు మౌలిక సదుపాయాలపై దృష్టి పెడుతూ, మరోవైపు సిబ్బందికి సంక్షేమానికి పెద్ద పీఠ వేశామని, పోలీసు శాఖలో మరణించిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు, వారి పిల్లలకు ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రయోజనాల విషయంలో ముందుండి స్పందించామని, వారికున్న సమస్యలను పరిష్కరించామని వారికి మేమున్నామని భరోసా కల్పిస్తూ అండదండగా ఉన్నామని తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు ప్రతి నెల చివరి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించడం, అనారోగ్యంతో సిబ్బంది బాద పడకూడదని వారి సంక్షేమం కోసం మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీమంద జావళి ఆల్ఫోన్స్ , ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ , ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పాల్గొన్నారు.




# వెంకటగిరి మరియు ఎర్రదొడ్డి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని వెంకటగిరి మరియు ఎర్రదొడ్డి గ్రామాలలో పొలం పిరుస్తుంది కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ నుంచి ఏ డి ఏ వెంకటేశ్వర్లు హాజరు కావడం జరిగినది ఈ రోజు పొలం పిలుస్తుంది కార్యక్రమం పత్తి పంట మరియు కంది పంటలలో పరిశీలించి రైతులకి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్య అతిథి డి ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించి పెట్టుబడి తగ్గించుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు అలాగే అధిక పురుగు మందుల వాడకాన్ని తగ్గించుకొని వేపకశయాలను, వంటి ఆర్గానిక్ పెస్టిసైడ్స్ ను వినియోగించుకోవలసిందిగా రైతులకు ఈ సందర్భంగా తెలియజేశారు ఇందులో భాగంగా కోడుమూరు వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ రైతులందరికీ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన రసాయనికేరులను వినియోగించుకోవాలని రైతులందరికీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇంట్లో మొక్కలు వల్ల అలర్జీ వస్తాయా..?

మనగళం : ఈరోజుల్లో చాలా మంది తమ ఇళ్లు అందంగా కనపడటం కోసం మంచి వర్క్తో పాటు చెట్ల మొక్కలను, పూల మొక్కలనుపెంచుకుంటారు. మొక్కలను చూసినప్పుడు మనం రిలీఫ్ కూడా అవుతుంటాం.అయితే ఇంట్లో మనం పెంచే మొక్కలకు సంబంధించిన ఓ అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఇంట్లో పెంచుకునే మొక్కలే మన ఆరోగ్యానికి అనేక రకాల సమస్యలు తెచ్చిపెడతాయని అధ్యయనంలో పేర్కొన్నారు. ఇంట్లో ఉండే కొన్ని మొక్కలు ఆక్సిజన్ స్థాయిని పెంచుతాయి. అయితే అవి డెంగ్యూ జ్వరం నుండి అలెర్జీలు, ఉబ్బసం వరకు ప్రతిదానికీ ప్రమాదాన్ని కలిగిస్తాయి. డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధుల వ్యాప్తికి అలంకార మొక్కలు కూడా కారణమని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇండోర్ పరిస్థితుల వల్ల వేసవిలో కూడా వెస్ట్ నైలు, డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధులు ప్రబలుతాయని ఆరోగ్య శాఖ చెబుతోంది. ఇండోర్ ప్లాంట్స్లో దోమలు వృద్ధి చెందుతాయి. నీరు, తేమ, ధూళి స్తబ్దత అనేక ఇతర వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మట్టికి నీరు పెట్టడమే కాకుండా బాటిళ్లలో మొక్కలను పెంచుతున్నప్పుడు వాటిని మార్చుతూ నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోవిడ్ తర్వాత మాత్రమే ప్రజలు ఇంటి లోపల మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపడం ప్రారంభించారు. కానీ ఆకులపై ఉన్న దుమ్ము పొర గాలితో ఇంట్లోకి ఎగిరిపోతుంది. ఇది అలెర్జీ, ఆస్తమా ప్రమాదానికి కూడా కారణమవుతుంది.


## స్మోకింగ్ సన్నివేశాలకు దూరం..!



మన గళం,సినిమా : అగ్ర కథానాయిక రష్మిక మందన్న ఇటీవల లండన్‌లో 'వి ది విమెన్' పేరుతో నిర్వహించిన ఓ ఉత్సవంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్‌తో పాటు వ్యక్తిగత విషయాలపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది. సినిమాల్లో స్మోకింగ్ సన్నివేశాలకు దూరంగా ఉంటానని, వ్యక్తిగతం జీవితంలో కూడా ధూమపానాన్ని అస్సలు ప్రోత్సహించనని చెప్పింది. ఒకవేళ స్మోకింగ్ సన్నివేశాల్లో నటించాల్సి వస్తే ఆ సినిమాను వదులుకుంటాను కానీ..ఎట్టి పరిస్థితుల్లో అలాంటి సీన్స్‌కు ఒప్పుకోనని తెలిపింది. 'యానిమల్' సినిమా కంటెంట్‌పై వచ్చిన విమర్శలపై రష్మిక మందన్న స్పందించింది. ప్రతీ మనిషిలో మరో కోణం ఉంటుందని, దానినే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చూపించారని చెప్పింది. 'ప్రేక్షకులకు ఆ సినిమా నచ్చింది. అందుకే మంచి కలెక్షన్స్ వచ్చాయి. ఓ సినిమా నచ్చడం, నచ్చకపోవడం అనేది ప్రేక్షకుల వ్యక్తిగత అభిరుచుల మీద ఆధారపడి ఉంటుంది' అని రష్మిక వివరించింది. ఇండస్ట్రీలో విజయాలు దక్కించుకోవడం కన్నా వాటిని నిలబెట్టుకోవడం చాలా కష్టమని ఆమె అభిప్రాయపడింది.


## అందాలు ఆరబోస్తూ... 51ఏళ్ల ఈ హాట్ బ్యూటీ...





మన గళం,సినిమా : సినిమా ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో హీరోయిన్స్ గా రాణించి ఆతర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పిన వారు చాలా మంది ఉన్నారు. కెరీర్ పీక్ లో ఉండగానే నటనకు గుడ్ బై చెప్పిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. కొంతమంది పెళ్లి చేసుకొని సినిమాలకు గుడ్ బై చెప్తే మరికొంతమంది మాత్రం ఇతర బిజినెస్‌లలో బిజీగా మారిపోయారు. ఈ అమ్మడు మాత్రం చాలా స్పెషల్ మొదటి భర్తకు విడాకులు.. తనకన్నా 12 ఏళ్ల చిన్నవాడితో ఎఫైర్.. ఇప్పుడు సింగిల్ సింతకాయ్... గత ఏడాది సినిమా ఇండస్ట్రీలో పెళ్లిబాజాలు గట్టిగానే మోగాయి. యంగ్ హీరోలు, హీరోయిన్ చాలా మంది పెళ్లి పీటలెక్కారు. కొంతమంది మాత్రం ఇంకా సింగిల్ గానే ఉంటున్నారు. నాలుగు పదుల వయసు దాటినా కూడా ఇప్పటికీ సింగిల్ గానే ఉంటున్నారు కొందరు భామలు. ఈ అమ్మడు మరీ రాడ్ సింగిల్ అనే చెప్పాలి ఏకంగా 51 ఏళ్ళు దాటినా కూడా ఇప్పటికే పెళ్లి మాట ఎత్తకుండా ఉంటుంది. మొన్నటివరకు ఓ యంగ్ హీరోతో యవ్వారం నడిపింది. ఇప్పుడు అతన్ని కూడా వదిలిపెట్టింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో ఆడిపాడింది ఆ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? చాలా ఫెమస్ ఆమె... మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసిన ఆ బ్యూటీ ఎవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ లో చాలా ఫెమస్ ఈ చిన్నది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. తెలుగులోనూ ఈ చిన్నది స్పెషల్ సాంగ్స్ చేసింది. మహేష్ బాబు హీరోగా నటించిన అతిధి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది మలైకా.. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన గబ్బర్ సింగ్ సినిమాలో నూ స్పెషల్ సాంగ్ చేసింది ఈ చిన్నది. బాలీవుడ్ లో ప్రస్తుతం ఈ చిన్నది పలు టీవీ షోల్లో కనిపించి ఆకట్టుకుంటుంది. ఇక ఈ బ్యూటీ సల్మాన్ ఖాన్ సోదరుడిని పెళ్లి చేసుకొని ఆతర్వాత అతనికి విడాకులు ఇచ్చింది. ఆతర్వాత యంగ్ హీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించింది. తనకన్నా చాలా చిన్నవాడైన అర్జున్ తో చాలా కాలం ప్రేమాయణం నడిపింది. ఇటీవలే ఈ ఇద్దరూ బ్రేకప్ చెప్పుకున్నారు. ప్రస్తుతం సింగిల్ గా ఉంటుంది మలైకా.. ఇక సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తూ ఓ రేంజ్ లో ఫోటోలు షేర్ చేస్తుంది 51ఏళ్ల ఈ హాట్ బ్యూటీ.

## అల్లరి నరేశ్ కొత్త చిత్రానికి టైటిల్‌ను ఖరారు




మన గళం,సినిమా : అల్లరి నరేష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇందులో ఆయన ఆల్కహాల్‌లో మునిగిపోయినట్లుగా కనిపిస్తున్నారు. భ్రమ, వాస్తవిక ప్రపంచాలకు ప్రతీకలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేసినట్లుగా అనిపిస్తున్నది. ఈ చిత్రానికి 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మోహర్‌తేజ్ దర్శకత్వం వహించనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. రుహాణిశర్మ కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: జిజు సన్నీ, సంగీతం: గిబ్రాన్, నిర్మాణం: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, రచన-దర్శకత్వం: మెహర్‌తేజ్.

## వివాదంలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'

మన గళం,సినిమా : మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సెన్సార్ బోర్డుతో వివాదంలో చిక్కుకుంది. బాధిత మహిళ పాత్రకు 'జానకి' అనే పేరుపెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన సెన్సార్ బోర్డు, సినిమా సర్టిఫికేట్ జారీకి నిరాకరించింది. సినిమా పై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కోర్టుని ఆశ్రయించారు మేకర్స్. ఈ మధ్యకాలంలో సినిమాల పై ఎన్నో రకాల అభ్యంతరాలు వస్తున్నాయి. సినిమాల్లో ఎదో ఒక సన్నివేశం పై అభ్యంతరాల వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకున్న కన్నప్ప సినిమాపై కూడా బ్రాహ్మణ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. సినిమాలో బ్రహ్మానందం, సప్తగిరి పాత్రల పేర్ల పై వివాదం రేగింది. తాజాగా మలయాళ సినిమా కూడా వివాదంలో చిక్కుకుంది. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' మూవీ టైటిల్ లో జానకి పేరు పెట్టడంపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దాంతో కేరళ హైకోర్టును ఆశ్రయించారు చిత్ర నిర్మాతలు.. జానకి పేరుపై అభ్యంతరం ఎందుకని కేరళ హైకోర్టు ప్రశ్నినించింది. మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సెన్సార్ బోర్డుతో వివాదంలో చిక్కుకుంది. బాధిత మహిళ పాత్రకు 'జానకి' అనే పేరుపెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన సెన్సార్ బోర్డు, సినిమా సర్టిఫికేట్ జారీకి నిరాకరించింది. దీనిపై చిత్ర నిర్మాతలు కేరళ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గతంలోనే ఇలాంటి పేర్లతో సినిమాలు వచ్చాయని.. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకని ప్రశ్నించింది. అయితే 'జానకి' అనే పేరు, గౌరవనీయమైన దేవతగా భావించే సీతాదేవితో సంబంధం ఉన్నందున చిత్రంలో చూపించిన విషయాలు సినిమాటోగ్రాఫ్ యాక్ట్ 1952 ప్రకారం ఉల్లంఘనకు దారి తీయవచ్చని పేర్కొంది. అందుకే చిత్ర టైటిల్, సంభాషణల నుంచి ఆ పేరును తొలగించాలని చెప్పినట్టు తెలిపింది. జూన్ 12న సినిమా ధ్రువీకరణ కోసం సమర్పించగా, జూన్ 18న స్క్రీనింగ్ పూర్తి చేశారు. కానీ సడెన్‌గా పేరుపై అభ్యంతరం వల్ల సినిమా విడుదల వాయిదా పడిందని, దీంతో ఆర్థికంగా భారీ నష్టాలు వచ్చాయని నిర్మాతలు చెబుతున్నారు




## నటనకు గుడ్ బై...





మన గళం,సినిమా : సినీ ఇండస్ట్రీలో ఒకప్పుడు హీరోయిన్స్ గా రాణించి ఇప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పిన వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. ఆమె చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్. కెరీర్ పీక్ లో ఉండగానే నటనకు గుడ్ బై చెప్పేసింది. నటనకు దూరమైన ఆ అమ్మడు ఇప్పుడు ఏం చేస్తుందంటే.. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు సినిమాలు తగ్గించి ఇతర బిజినెస్ ల్లో బిజీ అయిపోయారు. కొంతమంది పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యారు. అందం అభినయం ఉండి సినిమాలకు దూరం అయినవారు ఉన్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ కు ఇండస్ట్రీలో విపరీతమైన క్రేజ్ ఉంది. ఆమెకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువే అవకాశాలు కూడా ఎక్కువగానే వచ్చాయి ఈ చిన్నదానికి. కానీ ఊహించని విధంగా సినిమాలకు దూరం అయ్యింది. దాంతో ఆమె ఫ్యాన్ తెగ ఫీల్ అయ్యారు. అసలు ఎందుకు హీరోయిన్ గా చేయడం లేదు అని తెగ ఆలోచిస్తున్నారు. పెళ్లి కూడా చేసుకోలేదు, వేరే బిజినెస్ ల్లో కూడా అడుగుపెట్టలేదు. అయినా హీరోయిన్ గా చేయడం లేదు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరో తెలుసా.? పై ఫొటోలో కనిపిస్తున్న భామ అందానికి ఆధార్ కార్డు లాంటి భామ చార్మీ కౌర్ . ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. మాస్, లక్ష్మి, స్టైల్, మంత్ర, జ్యోతి లక్ష్మిఇలా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఈ అమ్మడు. తన నటనతో పాటు గ్లామర్ పరంగాను మంచి మార్కులు కొట్టేసింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా పీక్స్ లో ఉండగానే ఛార్మి నటనకు గుడ్ బై చెప్పేసింది. నిర్మాతగా మారి ఇప్పుడు సినిమాలు చేస్తుంది ఈ పంజాబీ భామ. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ తో ప్రొడ్యూసర్ గా ఛార్మి పార్ట్నర్ షిప్ మొదలు పెట్టింది. పూరి జగన్నాధ్ తో కలసి ఛార్మి 8 చిత్రాలు నిర్మించింది. వాటిలో జ్యోతి లక్ష్మి, ఇస్మార్ట్ శంకర్ సినిమాలు మాత్రమే హాట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో కృష్ణవంశీ ఛార్మి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఛార్మి చాలా డెడికేషన్ తో వర్క్ చేస్తుంది. ఛార్మి అద్భుతమైన నటి%ూ% అందులో తిరుగులేదు. కానీ ఆమె ఎందుకు అంతగా సక్సెస్ కాలేదు అనేది అర్ధంకావడం లేదు.. అది పూర్తిగా బ్యాడ్ లక్ అని చెప్పాలి. ఆమె డెడికేషన్ లెవల్స్ సూపర్ గా ఉంటాయి. సినిమా కోసం ఎంత కష్టమైన చేస్తుంది. దెబ్బలు తగిలి రక్తం వస్తునప్పటికీ పట్టించుకోకుండా నటిస్తూనే ఉంటుంది. శ్రీ ఆంజనేయం, చక్రం లాంటి చిత్రాల్లో కొన్నిసార్లు అలా జరిగింది అని కృష్ణవంశీ చెప్పుకొచ్చారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# నేటి నుంచి ఇంగ్లండ్‌తో రెండో టెస్టు

మన గళం ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఏకంగా ఐదు శతకాలు నమోదైనా.. టీమిండియాకు నిరాశ తప్పలేదు. ఈనేపథ్యంలో గిల్ సేన బుధవారం నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టుకు సిద్ధమైంది. అంతకంటే ముందు జట్టు కూర్పుపై అత్యంత ఆసక్తి నెలకొంది. హెడింగ్లేలో పేసర్ బుమ్రా మాత్రమే ఆకట్టుకోగా..అతనికి వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కింద ఈ టెస్టుకు విశ్రాంతినిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అసలే బలహీనంగా కనిపిస్తున్న బౌలింగ్ విభాగంలో బుమ్రా లేకపోతే పరిస్థితేమిటి? అని సర్వత్రా చర్చ జరుగుతోంది. అయితే బుమ్రా జట్టు ఎంపికకు అందుబాటులోనే ఉంటాడని కెప్టెన్ గిల్ తేల్చాడు. కానీ మ్యాచ్ రోజు ఉదయం పిచ్ పరిస్థితిని చూశాకే అతడి ప్రాతినిథ్యంపై నిర్ణయానికి వస్తామని పేర్కొన్నాడు. ఈ సిరీసకు ముందే బుమ్రా మూడు టెస్టులు మాత్రమే ఆడతాడని కోచ్ గంభీర్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ తొలి టెస్టు పరాజయం తర్వాత అతడు లేకుండా రెండో మ్యాచ్‌కు వెళ్లడం సరైన నిర్ణయం అనిపించుకోదని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు ఆతిథ్య ఇంగ్లండ్ మాత్రం ఎలాంటి మార్పుల్లేకుండా ఇప్పటికే తుది జట్టును కూడా ప్రకటించింది. మరోవైపు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో భారత్ ఇప్పటివరకు గెలిచిందిలేదు. ఆడిన 8 టెస్టుల్లో ఏడు ఓడి, ఓ మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. 2022లో ఇక్కడ ఆడిన చివరి టెస్టులో భారత్‌పై 378 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఇంగ్లండ్ నెగ్గింది. తుది కూర్పుపై మల్లగుల్లాలు : రెండో టెస్టులో ఎవరిని ఆడించాలనే విషయం కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్‌కు సవాల్‌గా మారింది. పేసర్ బుమ్రాపై ఎటూ తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. మూడో పేసర్‌గా ఆకాశ్, అర్ష్‌దీపలలో ఎవరి వైపు మొగ్గు చూపాలి? అలాగే జడేజాకు తోడు మరో స్పిన్నర్‌గా ఎవరిని ఆడించాలి? శార్దూల్‌ను పక్కనబెట్టి నితీశ్‌ను ఆడిస్తే ఎలా ఉంటుంది? విఫలమైన సాయి సుదర్శన్, కరు ణ్ నాయర్‌లను కొనసాగించాలా? ఇలా టీమ్ మేనేజ్‌మెంట్‌ను అనేక ప్రశ్నలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తొలి టెస్టులో మరో స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడంతో ఇంగ్లండ్ భారీ లక్ష్యాన్ని సులువుగా ఛేదించింది. ముఖ్యంగా స్పిన్నర్ కుల్దీపను ఆడించి ఉంటే బావుండేదనే కామెంట్స్ వినిపించాయి. కుల్దీపను తీసుకుంటారా? లేక ఎనిమిదో నెంబర్‌లో బ్యాటింగ్ చేయగల సుందర్‌ను ఆడిస్తారా? అనేది వేచిచూడాల్సిందే. ఇక ఆల్‌రౌండర్ కోటాలో శార్దూల్ ఠాకూర్ అంచనాలను అందుకోలేకపోయాడు. దీంతో నితీశ్ కుమార్‌ను ఆడించే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు బుమ్రా ఆడకపోతే పేస్ విభాగం సిరాజ్, ప్రసిద్ధ్, ఆకాశ్‌దీపలతో బరిలోకి దిగవచ్చు. ఇక బ్యాటింగ్‌లో జైస్వాల్, రాహుల్, గిల్, పంత్ శతకాలతో అదుర్స్ అనిపించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌లోనూ చివరి వరుస బ్యాటర్లు విఫలం కావడం ప్రభావం చూపింది. ఒక విధంగా మ్యాచ్ కోల్పోయేందుకు కూడా కారణమయ్యారు. అలాగే ఫీల్డింగ్‌లో జైస్వాల్ వదిలేసిన క్యాచ్‌లతో జట్టు గట్టి మూల్యమే చెల్లించుకుంది. అందుకే ఈసారి అన్ని లోపాలను సరిదిద్దుకుని పకడ్బందీగా బరిలోకి దిగాలని భారత్ భావిస్తోంది. మార్పుల్లేకుండానే.. : తొలి టెస్టు విజయంతో ఉత్సాహంగా ఉన్న ఇంగ్లండ్ తమ తుది జట్టులో ఎలాంటి మార్పులూ చేయలేదు. నాలుగేళ్ల తర్వాత




టెస్టులకు ఎంపికైన పేసర్ ఆర్చర్ కుటుంబ కారణాలరీత్యా ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేడు. అయితే క్రిస్ వోక్స్ నేతృత్వంలోని పేస్ విభాగం పటిష్టంగానే కనిపిస్తోంది. భారత్ రెండు ఇన్నింగ్స్‌లోనూ టెయిలెండర్లను స్వల్ప స్కోర్లకే కట్టడి చేయడంలో విజయం సాధించారు. టంగ్, కార్స్, కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్‌లో రాణించారు. అటు బ్యాటింగ్‌లోనూ ఎనిమిది మంది బ్యాటర్లతో అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. క్రాలే, డకెట్, పోప్, రూట్, స్టోక్స్, స్మిత్ మరోసారి భారత బౌలర్లపై ఆధిక్యం ప్రదర్శించాలనుకుంటున్నారు.ంది.

# దక్షిణాఫ్రికా ఘనవిజయం



మన గళం దక్షిణాఫ్రికా ఖాతాలో మరో ఘనవిజయం చేరింది. బ్యాటింగ్‌లో శతకం బాదిన కార్బిన్ బాష్ బౌలింగ్‌లోనూ చెలరేగి ఐదు వికెట్లతో రాణించాడు. దీంతో జింబాబ్వేతో నాలుగు రోజుల్లోనే ముగిసిన తొలి టెస్టులో సఫారీలు 328 పరుగుల తేడాతో గెలుపొందారు. 537 పరుగుల భారీ లక్ష్యం కోసం బరిలోకి దిగిన ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 208 పరుగులకే కుప్పకూలింది. అంతకుముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 418/9 డిక్లేర్, రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగులు చేయగా.. జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 251 పరుగులకు పరిమితమైంది.

# వింబుల్డన్‌లో సీడెడ్ ప్లేయర్లకు చుక్కెదురు పెగులా
## జ్వెరెవ్‌కు షాక్... సినర్, స్వియటెక్, క్రెజికొవా ముందుకు

మన గళం వింబుల్డన్‌లో రెండో రోజు సీడెడ్ ప్లేయర్లకు చుక్కెదురైంది. పురుషుల, మహిళల విభాగా ల్లో మూడో సీడ్ క్రీడాకారులు అలెగ్జాండర్ జ్వెరెవ్, జెస్సికా పెగులా, ఐదో సీడ్ క్విన్‌వెన్ జాంగ్‌లకు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. అయితే, టాప్ సీడ్ జానిక్ సినర్, డిఫెండింగ్ చాంప్ బార్బరా క్రెజికొవా, స్వియటెక్ అలవోకగా రెండో రౌండ్‌కు చేరుకొన్నారు. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో పెగులా (అమెరికా) 2-6, 3-6తో ఎలిజబెత్ కికియారిటో (ఇటలీ) చేతిలో, చైనా ప్లేయర్ క్విన్‌వెన్ జాంగ్ 5-7, 6-4, 1-6తో సినియకొవా (చెక్) చేతిలో, 15వ సీడ్ ముచోవా 5-7, 2-6తో వాంట్ (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. కాగా, 8వ సీడ్ స్వియటెక్ 7-5, 6-1తో కుదెర్మెటోవాపై, 17వ సీడ్ క్రెజికొవా 3-6, 6-2, 6-1 అలెగ్జాండ్రా (ఫిలిప్పీన్స్)పై, ఆంద్రీవ 6-3, 6-3తో మయర్ షరీఫపై, కసట్‌కినా (ఆస్ట్రేలియా) 7-5, 6-3 ఎమిలియానా (కొలంబియా)పై, అలెగ్జాండ్రోవా 6-2, 7-5తో ప్రిసిల్లాపై, సంసనోవా 6-3, 6-2తో జాయింట్‌పై, నవారో 6-3, 6-1తో క్విటోవా (చెక్)పై గెలిచారు. సినర్ అలవోకగా..: పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో సినర్ 6-4, 6-3, 6-0తో లూకా నార్డీని, ఐదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ 6-7(6), 6-7(8), 6-4, 7-6(6), 6-4తో పెరికార్డ్‌ను, మినార్ 6-2, 6-2, 7-6(2)తో రాబర్డో (స్పెయిన్)ను ఓడించారు. అయితే, మూడో సీడ్ జ్వెరెవ్ 6-7(3), 7-6(8), 3-6, 7-6(5), 4-6తో ఆర్థర్ రెండర్‌కెంచ్ (ఫ్రాన్స్) చేతిలో, ముసెట్టి



(ఇటలీ) 2-6, 6-4, 5-7, 1-6తో నికోలజ్ బాసిల్లాషవిలి (జార్జియా) చేతిలో పరాజయం పాలయ్యారు.

# కొత్త జాతీయ స్పోర్ట్స్ పాలసీకి కేంద్ర మంత్రి మండలి ఆమోదం



మన గళం కొత్త జాతీయ స్పోర్ట్స్ పాలసీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నూతన క్రీడా పాలసీకి 'ఖేలో భారత్ నీతి' అని నామకరణం చేశారు. 2047 నాటికి ప్రపంచంలో టాప్-5 క్రీడా దేశాల్లో భారత్ ఒకటిగా నిలబడాలనే లక్ష్యంతో ఈ పాలసీని రూపొందించినట్టు ప్రధాని మోదీ తెలిపారు. కొత్త పాలసీలో ఐదు ప్రధాన అంశాలను పొందుపరిచారు. ప్రపంచ వేదికలపై సత్తా చాటడం, ఆర్థిక అభివృద్ధిలో క్రీడారంగం భాగస్వామ్యం, సామాజిక అభివృద్ధిలో క్రీడల పాత్ర, ప్రజా ఉద్యమంగా క్రీడలు, జాతీయ విద్యా విధానంలో క్రీడలకు చోటు అనే ఐదు అంశాలకు కొత్త పాలసీలో ప్రాధాన్యత ఇచ్చారు. ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించడం, క్రీడా సంబంధిత పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అభివృద్ధికి దోహదం, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలు, మహిళలను క్రీడారంగంలో రాణించేందుకు ప్రోత్సహించడం, జాతీయ విద్యా విధానంలో క్రీడలను తప్పనిసరి అధ్యాయంగా చేర్చడం, ఇవన్నీ అమలయ్యేందుకు ప్రత్యేక పరిపాలన వ్యవస్థను రూపొందించాలనే అంశాలకు పాలసీలో ప్రాముఖ్యత ఇచ్చారు. 1984లో తొలిసారి...: స్పోర్ట్స్ పాలసీ 1984లో తొలిసారి అమల్లోకి రాగా 2001లో చివరిసారిగా ఆధునీకరించారు. 2014 తర్వాత బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఖేలో ఇండియా, టాప్స్ వంటి పథకాలను ప్రవేశపెట్టారు. 2028లో జరిగే తదుపరి ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య రెండు అంకెలకు చేరాలని కేంద్ర క్రీడాశాఖ లక్ష్యంగా పె ట్టుకుంది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కో సం కూడా భారత్ ప్రయత్నాలు చేస్తోంది. అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్..: భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు పీటీ ఉష బృందం లాసన్నేలోని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) ప్రధాన కార్యాలయానికి మంగళవారం వెళ్లింది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యాయినికి ఇప్పటికే సన్నద్ధత లేఖను ఇచ్చిన ఐఓఏ, భారత్‌లో విశ్వక్రీడల నిర్వహణకు ఉన్న వనరుల గురించి ఐఓసీ ప్రతినిధులకు ఉష బృందం వివరించింది. అహ్మదాబాద్ వేదికగా ఒలింపిక్స్ నిర్వహణ ప్రతిపాదనల గురించి చర్చించారు. ఉష బృందంలో కేంద్ర, గుజరాత్ క్రీడా శాఖ అధికారులు, ఐఓఏ ప్రతినిధులు ఉన్నారు.

# ఆర్‌సీబీ యాజమాన్యమే కారణం...

మన గళం ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ గెలిచిన ఆనందంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా విజయోత్సవ వేడుకలకు పిలుపునిచ్చిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) యాజమాన్యమే చిన్నస్వామి తొక్కిసలాట ఘటనకు కారణమని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ (క్యాట్) అభిప్రాయపడింది. జూన్ 4న చిన్నస్వామి స్టేడియం ఆవల జరిగిన దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీనిపై క్యాట్ స్పందిస్తూ.. 'ప్రాథమికంగా చూస్తే ఇంత భారీ స్థాయిలో అభిమానులు తరలిరావడానికి ఆర్‌సీబీ యాజమాన్యమే కారణం. ఆ జట్టు సోషల్ మీడియా ఖాతాలో విక్టరీ పరేడ్ పోస్ట్ పెట్టిన 12 గంటల్లోపే అభిమానులు చిన్నస్వామికి పోటెత్తారు. ఆర్‌సీబీ ముందుగా పోలీసుల నుంచి పరేడ్‌కు అవసరమైన అనుమతులు తీసుకోలేదు. 35 వేల సామర్థ్యం గల స్టేడియానికి సుమారు 2 నుంచి 3 లక్షల మంది దాకా తరలిరావడంతో పోలీసులు వారిని అదుపుచేయలేకపోయారు. సమయాభావం వల్ల పోలీసులు సైతం అవసరమైన బలగాలను సమకూర్చుకోలేకపోయారు. పోలీసులేమీ దేవుళ్లు కాదు కదా.. వాళ్లూ మానవ మాత్రులే. భారీగా వచ్చిన జనాలను అదుపుచేయడానికి వారిదగ్గర అల్లావుద్దీన్ దీపం వంటిదేమీ లేదు. పోలీసులు పూర్తి సన్నద్ధం అయ్యేందుకు సమయం ఇచ్చుంటే బాగుండేది' అని వెల్లడించింది. దీనిపై ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఇంకా స్పందించలేదు.




# ముగిసిన ఎలైట్ బాక్సింగ్ టోర్నీ




మన గళం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజులుగా జరిగిన మహిళల ఎలైట్ బాక్సింగ్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. టోర్నీ ఆఖరి రోజైన మంగళవారం ఫైనల్ పోటీలలో రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ (ఆర్‌పీఎస్‌బీ) బాక్సర్లు సత్తా చాటారు. టోర్నీలో ఆర్‌పీఎస్‌బీ.. మూడేసి స్వర్ణాలు, రజతాలు, కాంస్యాలతో మొత్తంగా 9 పతకాలు సాధించి టీమ్ చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుంది. స్వర్ణం ఖాయమనుకున్న తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ రజతంతో సరిపెట్టుకుంది. 51 కిలోల విభాగంలో ఫైనల్ బరిలో నిలిచిన నిఖత్.. గాయం కారణంగా పోటీనుంచి తప్పుకోవడంతో ఆర్‌పీఎస్‌బీ బాక్సర్ జ్యోతి స్వర్ణం గెలుచుకుంది. రైల్వేస్ నుంచి 48 కిలోల విభాగంలో నీతూ, 60 కిలోల కేటగిరీలో ప్రాచీ సైతం పసిడి పతకాలతో మెరిశారు. తెలంగాణ బాక్సర్లు నిహారిక గొనెల్ల (60 కి.), యశీ శర్మ (65 కి.) కాంస్యాలు సాధించారు. భారత స్టార్ బాక్సర్ లవ్లీనా బోర్గొహెయిన్ (75 కి.) పసిడి గెలిచింది.

# ఐసీసీ ర్యాంకులలో మంధానఏ3

మన గళం : టీమ్‌ఇండియా మహిళా క్రికెట్ జట్టు ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ ర్యాంకులలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నది. ఇప్పటికే ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న మంధాన.. తాజాగా టీ20 ర్యాంకులలోనూ టాప్-3కు దూసుకొచ్చింది. ఇంగ్లండ్‌తో ముగిసిన తొలి టీ20లో శతకం బాదిన మంధాన.. ఒకస్థానాన్ని మెరుగుపరుచుకుని మూడో స్థానానికి ఎగబాకింది. ఆసీస్ బ్యాటర్ బెత్ మూనీ 794 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన కొనసాగుతుండగా విండీస్ అమ్మాయి హీలీ మాథ్యూస్ (774) రెండో స్థానంలో ఉంది. మంధాన 771 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది.



## ఏపి భాజపా అధ్యక్షుడు

# మాధవ్ తో...భేటీ





(మన గళం,కర్నూలు) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పి.వి.ఎన్.మాధవ్ తో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర భేటీ అయ్యారు. బుధవారం విజయవాడలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అధ్యక్షుడిని కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బాల్యం నుంచి ఆర్.ఎస్.ఎస్.లో స్వయం సేవకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి, రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన ఆనక అంచలంచలుగా ఎదిగి, పార్టీ బలోపేతానికి, పటిష్టతకు అహరహం శ్రమించి, అధిష్టానం మెప్పు పొందారని కొనియాడారు. భాజపా రాష్ట్ర సారథిగా ఆయన సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో భాజపా నాయకులు శ్రీరామ్, లోకేష్, కోటి, తదితరులున్నారు.

**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర**





Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310